# 2011 రాశిఫలాలు

## మిథునం

**<u>జనవరి</u>** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. ఎంతో కాలంగా మీరు మానసికంగా ఆలోచిస్తున్న ఒకానొక కార్యక్రమం ఈ వారంలో సానుకూలమవుతుంది. ఇంటాబయటా ఈ వారం ఆరంభంలో మంచి వాతావరణంలో ఆనందాన్ని పొందగలుగుతారు. మీ నిర్వహణ, సృజనాత్మకత, ప్రతిభాపాటవాలు, తెలివితేటలు అనుభవానికి తగిన అవకాశాలు మీ ముందుకు వస్తాయి. మాసం మధ్య నుండి కొంత ప్రతికూల గ్రహస్థితి ఉంటుంది. ధైర్యంగా ఎదుర్కోగలుగుతారు. అన్యభాషలు నేర్చుకోవాలనే ఆలోచనలు బలపడతాయి. నిత్యం అష్టమూలికా తైలంతో ఇష్టదేవతా సన్నిధిలో దీపారాధన చేయండి.

**<u>ఫిబ్రవరి</u>** ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. ఆకస్మిక ప్రయాణాలు కలిసి వస్తాయి. ఆర్థిక పరిస్థితి కొంత నిరాశ కలిగిస్తుంది. అంతర్గత శత్రువులు సమస్యలు సృష్టించినా అధిగమిస్తారు. ఈ మాసం శుభాశుభ మిశ్రితంగా ఉంది. కుటుంబ సభ్యులతో సఖ్యత ఏర్పడుతుంది. ఇది మీ ఆనందానికి కారణం అవుతుంది. స్థిరాస్తుల అమ్మకమునకు సరియైన సమయం కాదు. పెద్దగా పరిచయం లేని వారి వలన పనులు పూర్తి కావడం ఆశ్చర్యం కలిగిస్తుంది. గోప్యతకు ప్రాధాన్యత నివ్వండి. సంఘసేవాకార్యక్రమాలకు మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు.

**<u>మార్చి</u>** స్త్రీ సంబంధమైన తగాదాలు ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. సంతాన విషయంలో మీరు ఆశించిన శుభ ఫలితాలు కనబడతాయి. ఈ వారంలో సాధ్యమైనంతవరకు ప్రయాణాలను వాయిదా వేయండి. భేదాభిప్రాయాలకు దూరంగా ఉండండి. కుటుంబంలోని వారి కోసం చేసే కొనుగోలు అంచనాలకు మించి ధనవ్యయం సూచిస్తోంది. అధిక శ్రమ, త్రిప్పుట ఎదురు కావచ్చు. మీ వినయ విధేయతలు, స్నేహితులను భాగస్వాములను, ఆత్మీయులను ఆకట్టుకుంటాయి. నిత్యం నాగసింధూరం ధరించండి.

**<u>ఏప్రిల్</u>** ప్రయాణ సమయాలలో వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త వహించండి. వృత్తి, వ్యాపార, కార్యాలయాలలో స్వల్పమైన ఒడిదుడుకులు చోటుచేసుకున్నా సర్దుబాటు చేసుకొనే విధంగా ఉంటాయి. కుట్టుదిట్టమైన ప్రణాళికలు ఉన్నప్పటికీ సాంకేతిక లోపాలు చోటు చేసుకుంటాయి. అవసరాలకు తగినంత ధనమును కలిగి ఉంటారు. కలిసి ఉంటే కలదు సుఖం అని భావిస్తారు. అందరిని కలుపుకుంటారు. సర్వరక్షాచూర్ణంతో స్నానమమాచరించడం చెప్పదగిన సూచన. సోదర సోదరీమణులకు మీ ఇంటిలో ఆతిథ్యమిచ్చి గౌరవిస్తారు.

Copyright © 2011 mulugu.com All Rights Reserved

Mulugu.com

**మే** ఈ మాసం ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. మీకు గౌరవ ప్రతిష్ఠలు పెంపొందుతాయి. సత్కారాలు కూడా లభిస్తాయి. మీ కింద పనిచేసే సహోద్యోగులు, భాగస్వాములు, సోదర, సోదరీమణుల వర్గాల విషయాలో మీ దృష్టిని కేంద్రీకరించవలసి ఉంటుంది. రోజు వారీ దైనందిన కార్యక్రమాలలో మార్పులు కనిపిస్తాయి. ఎన్ని విఘ్నాలు ఎదురైనా ఒక ముఖ్య విషయంలో మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటారు. మీలోనున్న నైతిక ధర్మం మీకు మరింత ఆత్మతృప్తిని ఇస్తుంది. సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆధ్యాత్మిక చింతన కలిగి ఉంటారు. నిరాడంబరంగా వ్యవహరిస్తారు.

**జూన్** ఈ మాసం ఈ రాశి వారు చేయవలసిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. నూతనంగా ప్రభుత్వ వసతి, గృహం, వాహనం మొదలైన వాటికై మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. సంతానం విషయంలో మీ బాధ్యతలు కొంతవరకు తగ్గుముఖం పడతాయి. కుటుంబంలో చాలా కాలంగా అనుకుంటున్న ఒక కార్యక్రమానికి శ్రీకారం చుడతారు. వివాహాది శుభకార్యాలలో పాలు పంచుకుంటారు. వారాంతంలో నిర్మాణ కార్యక్రమా లకు కొన్ని ఆటంకాలు ఏర్పడవచ్చు. మీ జీవిత భాగస్వామితో చర్చించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. వృత్తి,ఉద్యోగాల పరంగా పురోగతిని సాధించడానికి మార్గాలను అన్వేషిస్తారు.

**జూలై** ఈ రాశి వారికి ఈ మాసం కొన్ని అనుకూల ఫలితాలు సంభవం. వృత్తి–ఉద్యోగ వ్యాపా రములలో పూర్వము చేసిన ప్రయత్నములు సత్ఫలితాలనిస్తాయి. వ్యవసాయరంగంలో వారికి జాగ్రత్త అవసరం. కోర్టు వ్యవహారాలు, రాజకీయ వ్యవహారములు, లిటిగేషన్ వ్యవహారాలు, పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ పనులు సానుకూల పడతాయి. దైవ సంబంధమైన కార్యములలో పాల్గొంటారు. నిత్యమూ అష్టమూలికా తైలంతో దీపారాధన చేయుట వలన మంచి జరుగుతుంది. శ్రమకు తగిన ఫలితం ఎంతో కొంత కనిపిస్తుంది. కొన్ని విషయాలలో గోప్యము అవసరము.

**ఆగస్టు** ఈ మాసం కళలు, క్రీడలు, చదువులు, మరియు సాంకేతిక కార్యక్రమములకు సంబంధించిన విషయాలలో శ్రద్ధను కనబరుస్తారు. ఉన్నతికి సంబంధించిన విషయాలలో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. పుణ్య క్షేత్రాలను, ఆలయములను సందర్శిస్తారు. ఆరోగ్య, వాహన విషయములలో మెలకువ అవసరం. నూతన వస్తు, వస్త్రాల కొనుగోలు చేస్తారు. స్వల్ప ధనలాభ సూచన. వృత్తి, వ్యాపారాలలో కొన్ని అనుకోని మార్పులు చేసి తద్వారా లాభపడ తారు. విదేశీ సంబంధిత విషయాలు అనుకూలిస్తాయి. జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకోవడానికి మధ్యవర్తులను ఆశ్రయిస్తారు.

Copyright © 2011 mulugu.com All Rights Reserved

**సెప్టెంబరు** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపైన దృష్టిని సారిస్తారు. స్థిరాస్థుల కొనుగోలు, కట్టడాలు మొదలైన విషయాలు నెమ్మదిగా సానుకూల పడతాయి. మీరు క్రొత్తగా మొదలు పెట్టిన వ్యాపారాలను వృద్ధిలోనికి తీసుకురావడానికి కృషిని ముమ్మరం చేస్తారు. ప్రయాణాలు లాభిస్తాయి. దూరప్రాంతాలలో నున్న వ్యక్తుల నుండి విలువైన వస్తువులు, బహుమతులు అందుతాయి. ఎదుటి వారు తాము చేసిన చిన్నపాటి సహాయాలను భూతద్దంలో చూపి గోరంతను కొండంతగా చెబుతారు. ఆర్థిక ప్రగతిని సాధించగలుగుతారు. మితిమీరిన మంచితనం పనికి రాదని అనుభవపూర్వకం గా తెలుసుకుంటారు.

**అక్టోబరు** వృత్తి, ఉద్యోగములలో స్థల మార్పిడి కాని, ప్రమోషన్ కాని ఉండవచ్చు. జాయింట్ వ్యవహారాలలో జాగ్రత్త అవసరం. అజీర్తి వంటివి స్వల్పంగా ఇబ్బందిని కలిగిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో తోటి వారి సహాయ సహకారములు మీకు అందుతాయి. ఆకస్మిక సమావేశాలు, సదస్సులు, చర్చలలో పాల్గొంటారు. దూర ప్రాంతాలలోని మిత్రులను కలిసి లాభపడతారు. నిత్యం సర్వరక్షాచూర్ణంతో స్నానమాచరించండి మంచి జరుగుతుంది. సంతాన విద్యా విషయాలపైన దృష్టిని కేంద్రీకరించండి. భగవంతుని మీద భారం వేసి ఒక కీలక నిర్ణయాన్ని అమలు చేయ నిశ్చయించుకుంటారు.

**నవంబరు** దైనందిన జీవితంలో మార్పులను చేస్తారు. కళాసాంస్కృతిక సాంప్రదాయ కార్యక్రమాలలో పాల్గొంటారు. స్త్రీలతో మాట్లాడేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించండి. చెల్లించవలసినవి, రావలసినవి మొదలయిన ఆర్థిక అంశాలపైన దృష్టిని సారిస్తారు. లీజులు, లైసెన్సులు పొడిగించబడతాయి. ప్రయాణాలలో నున్న పెద్దల మాట మరువవద్దు. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని పూజించండి. వివాహాది విషయాలలో తామరాకు మీద నీటి బిందువు వలె వ్యవహరిస్తారు. గ్రహణ జాగ్రత్తలు పాటించండి

**డిసెంబరు** ఈ మాసం నిష్కారణమైన చికాకులు చోటు చేసుకుంటాయి. సమసి పోయినాయి అనుకున్న సమస్యలు పునరావృతమవుతాయి. అయితే ఆత్మస్థైర్యం, మనోబలం చెక్కుచెదరవు. మీరు చేయాలనుకున్న పనులు పూర్తి చేసే వరకు ఇతరులకు చెప్పకండి. సెంటిమెంట్ వస్తుభద్రత పట్ల జాగ్రత్తలు అవసరం. ఆర్థిక వ్యవహారాలో ముడిపడిన పనులను ఈ మాసం వాయిదా వేయడం ఉత్తమం. నిత్యం తులసికోటలో నీరు పోసి నాగసింధూరం ధరించండి. నిందను మోయడం కన్నా కొండను మోయటం తేలికని భావిస్తారు. మంచిరోజుల కోసం వేచివుంటారు.